# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.22.12.2025.**

## ఉద్యోగాలు ఇప్పిస్తాను అని మోసం చేసిన కేసులలో నిందితులకు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెం :459/2019 మరియు 460/2019 u/s, 420, 468,471&506 ఐపీసీ కేసులో నిందితులైన విశాఖపట్నం చోడవరం గ్రామానికి చెందిన రెడ్డి గౌతం ( 45 సం.) మరియు అతని భార్య ఇల్లంటి లోచిని (34 సం) లపై నేరం ఋజువైనందున ది:**22.12.2025** వ తేదీన మూడవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ ఎస్.కె.రహనా గారు నిందితులకు రెండు కేసులలో ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష మరియు రూ 4,000/- జరిమాన రూపాయలు చొప్పున మొత్తం ఏకకాలంలో ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష మరియు రూ.8,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.

విశాఖపట్నం చోడవరం ఏరియాకు చెందిన రెడ్డి గౌతం మరియు అతని భార్య లోచిని అనే వారు విజయవాడ పటమట ఏరియాలో నివసిస్తున్నట్లు, ఈ క్రమంలో ఫిర్యాదిధారులను పరిచయం చేసుకుని వారికి వివిధ నాయకులతో మరియు ప్రముఖులతో దిగిన ఫోటోలను చూపిస్తూ వారితో పరిచయం ఉన్నట్లు, వివిధ శాఖలలో ఔట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగాలు ఇప్పిస్తాను అని నమ్మించి వారి వద్ద నుండి రెండు లక్షలు రూపాయల చొప్పున తీసుకున్నట్లు, తరువాత ఉద్యోగం వచ్చినట్లు ఒక అపాన్మెంట్ లెటర్ ఇచ్చి మిగిలిన రెండు లక్షలను ఇవ్వమని అడుగగా అతని భార్య అయిన లోచినికి ఇచ్చినట్లు, తరువాత ఉద్యోగం లోనికి జాయిన్ అవ్వడానికి వెళ్లగా అది ఫేక్ లెటర్ అని చెప్పగా మరలా వెళ్లి అడగగా వాళ్ళు తెలుసు వీళ్ళు తెలుసు అని ఫోటోలను చూపిస్తూ బెదిరింపులకు దిగుతున్నట్లు ఇచ్చిన రెండు ఫిర్యాదులపై అప్పటి సత్యనారాయణ పురం ఎస్.ఐ. శ్రీ కె.జి.వి.సత్యనారాయణ గారు కేసులు నమోదు చేసి విచారించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.**27.09.2020** తేదిన నిందితులైన విశాఖపట్నం చోడవరం గ్రామానికి చెందిన రెడ్డి గౌతం ( 39 సం.) మరియు అతని భార్య ఇల్లంటి లోచిని (28 సం) లను అరెస్ట్ చేసి  కోర్ట్ లో హాజరు పెట్టడం జరిగింది. చార్జ్ షీట్ వేయడం జరిగింది.

విచారణ అనంతరం, నిందితులైన విశాఖపట్నం చోడవరం గ్రామానికి చెందిన రెడ్డి గౌతం ( 45 సం.) మరియు అతని భార్య ఇల్లంటి లోచిని (34 సం)  లపై నేరం ఋజువైనందున ది:**22.12.2025**వ తేదీన మూడవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ ఎస్.కె.రహనా గారు నిందితులకు రెండు కేసులలో  ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష మరియు రూ 4,000/- రూపాయలు చొప్పున మొత్తం ఏకకాలంలో ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష మరియు రూ.8,000/-  జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.డి.సిద్దిక్ అహ్మద్ గారు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ శ్రీ జగదీశ్వర రావు గారు,సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మి నారాయణ గారు,  అప్పటి ఎస్.ఐ. కె.జి.వి.సత్యనారాయణ గారు, గార్ల పర్యవేక్షణలో 10 మంది సాక్షులను కోర్టులో విచారించడం జరిగింది

* * *